


# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

గురువారం, ఆగస్టు 24 2023 పేజీలు


### ఎన్ని జన్మలు ఎత్తినా

# మీ ఋణం తీర్చుకోలేను

**- ఐదేళ్లలో కడియం మార్కు చూపిస్తా**
**- లక్ష మెజార్టీతో సీఎంకు కానుక ఇద్దాం**
**- టిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**

**స్టేషన్‌ఘన్పూర్, ఆగస్టు 23, మనం న్యూస్ :** రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజల రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనని ఎమ్మెల్సీ, టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన తర్వాత మొదటిసారి నియోజకవర్గానికి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994 లో మొదటిసారిగా నియోజకవర్గం కు వచ్చినపుడు ఆశీర్వదించి, ఎమ్మెల్యే గా మంత్రి గా అవకాశం ఇచ్చారు. మీరు ఇచ్చిన అవకాశాన్ని ఏనాడు దుర్వినియోగ పరచలేదు నియోజకవర్గానికి చెడ్డపేరు తేలేదు. నేను మీకు పెద్దన్నగా అండగా ఉంటా, రాజకీయంలో ఉన్నన్ని రోజులు నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేసే ఐదేళ్లలో కడియం మార్కును చూపిస్తా అన్నారు. నా 30 ఏండ్ల రాజకీయ జీవితంలో ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదు పదవులు అమ్ముకోలేదు. ఎవరి దగ్గరైనా రూపాయి తీసుకున్నట్లు నిరూపిస్తే ఇక్కడే ముక్కుకు నేలకి రాస్తా అన్నారు. ఎస్సీ నియోజకవర్గంలో పేదలు అధికంగా ఉన్నారు. వారి అభివృద్ధి కోసం -మిగతా 8లో



### ఉన్నతి కార్యక్రమాన్ని

# ప్రధానోపాధ్యాయులు జయప్రదం చేయాలి

**-జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**
**-సిక్తా స్కిల్ స్టార్క్ ఇంటర్నేషనల్ పాఠశాలలో శిక్షణ శిబిరం**
**-ప్రధానోపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించినా కలెక్టర్**



**వరంగల్, ఆగస్టు 23, మనం బ్యూరో :** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్నతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుపరిచి విద్యార్థుల అభ్యసనాభివృద్ధి కోసం ప్రతి ప్రధానోపాధ్యాయుడు తమ సబ్జెక్టు టీచర్ల సహాయంతో కృషి చేయాలని హనుమకొండ జిల్లా పరిపాలనాధికారి సిక్తా పట్నాయక్ కోరారు. తొలిమెట్టు కార్యక్రమము లాగానే ఉన్నత తరగతుల విద్యార్థులకు ఉన్నతి కార్యక్రమాన్ని తరగతి వారి అభ్యసన సామర్థ్యాలు, తరగతికి సంబంధించిన సామర్థ్యాలు సాధించడానికి తెలంగాణ ప్రభుత్వము ఉన్నతి కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించిందని ఆమె తెలిపారు. ఉన్నతి కార్యక్రమం పై ప్రధానోపాధ్యాయులు మూడు రోజుల శిక్షణ కార్యక్రమములో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో ఉపయోగించాలని, ప్రవేశపెట్టిన ఉన్నతి కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరూ నిర్ధారిత తరగతి సామర్థ్యాలు విద్యార్థులు చేరుకునేట్లుగా చూడాలని ఆమె తెలిపారు. వెనుకబడి ఉన్న విద్యార్థులను గ్రూపులుగా చేసి వారి అభ్యసనము పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి సామర్థ్యాలు పొందేలా చూడాలని అన్నారు. బోధన పీరియడ్ తోపాటు అభ్యాస పీరియడ్ కూడా సమయము ఇచ్చి ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపటం ద్వారా విద్యార్థులు సొంతంగా అభ్యసించేట్టు చేయాలని ఆమె తెలిపారు. ఉన్నతి కార్యక్రమం విద్యార్థులు ఉన్న స్థానము నుండి ఉన్నతమైన స్థానానికి వెళ్లేందుకు దోదపడుతుందని ఆమె తెలిపారు. 10 వ తరగతి విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించాలని గత విద్యా సంవత్సరము 10 వ తరగతిలో మన జిల్లా ఫలితాలు ఆశాజనకంగా లేవని ఆమె తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి పాఠశాల విద్యపై తాను కూడా ప్రత్యేక శ్రద్ధ పెడతానని, త్వరలో మళ్లీ ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహిస్తానని, హనుమకొండ జిల్లా విద్యా కేంద్రంగా వర్ధిల్లుతోందని అందువలన మంచి ఫలితాలు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె తెలిపారు. జిల్లా విద్యాధికారి అబ్దుల్ హై మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయులు ప్రతి సబ్జెక్టుకు సంబంధించిన ఉపాధ్యాయులు తరగతి బోధనా తీరును పరిశీలించి బోధనను ఆకర్షణీయంగా మలచడానికి తగు సూచనలు అందించాలన్నారు. విద్యార్థులతో -మిగతా 2లో

### దేశానికే ఆదర్శంగా

# తెలంగాణ సంక్షేమ పథకాలు

**-మానవీయ కోణంలో సీఎం కేసీఆర్ పాలన**
**-చారిత్రక నిర్ణయంతో వికలాంగులకు మరింత ఆసరా**
**-వికలాంగులకు పెంచిన పెన్షన్ ఉత్తర్వు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే అరూరి**



**వరంగల్, ఆగస్టు 23, మనం న్యూస్ :** ఆసరా అవసరమైన దివ్యాంగులకు అందిస్తున్న మొత్తాన్ని పెంచిన ముఖ్యమంత్రి కేసీఆర్ వారికీ మరింత ఆర్థిక భరోసా కల్పించారాని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. వర్ధన్నపేట ఎంఎంఆర్ గార్డెన్స్ లో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల వికలాంగులకు పెంచిన పెన్షన్ ఉత్తర్వు పత్రాలను ఎమ్మెల్యే -మిగతా 2లో

# దళితుల్ని దగా చేసిన కేసీఆర్

**-కర్ణాటక ఎమ్మెల్యే పాటిల్**



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 23, మనం న్యూస్ :** దళితులను దగా చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు తగిన గుణపాఠం చెప్పాలని కర్ణాటక ఎమ్మెల్యే ఎమ్ ఆర్ పాటిల్ పిలుపునిచ్చారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో బిజెపి ముఖ్య నాయకులు సమావేశం ఐలోని అంజిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి కర్ణాటక ఎమ్మెల్యే ఎంఆర్ పాటిల్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానన్న కేసీఆర్ తానే ముఖ్యమంత్రి అయ్యాడు అన్నారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ ఇండ్లు ఇలా అనేక హామీలతో అధికారంలోకి వచ్చి దళితుల్ని దగా చేశాడని ధ్వజమెత్తారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ గుండె విజయ రామారావు మాట్లాడుతూ దళిత బంధు పేరట ఒక్కొక్కరి నుండి రూ. 2 లక్షల నుంచి 3 లక్షల వరకు వసూలు చేశారని ఆ డబ్బులు ఎవరివ్వాలని ప్రశ్నించారు. రాజయ్యకు బదులు శ్రీహరికి టిక్కెట్టు ప్రకటించినంతమాత్రాన ఇంత హంగు ఆర్భాటం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న 19 ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో ప్రజలను చైతన్యపరచి వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థుల ఓటమి లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని అన్నారు. కపిలవాయి దిలీప్ కుమార్ మాట్లాడారు.

## ఎమ్మెల్యే అరూరికి అభినందనల వెల్లువ



**హనుమకొండ సుబేదారి, ఆగస్టు 23, మనం న్యూస్ :** మూడవసారి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ అరూరి రమేష్ ని ప్రకటించిన సందర్భంగా బుధవారం హన్మకొండ లోని ఎమ్మెల్యే నివాసం వద్ద నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాపై నమ్మకంతో మరొకసారి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి ధన్యవాదాలు నా వెంట ఉండి అనుక్షణం నాతో నడిచిన ప్రతి కార్యకర్తలను నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేలా నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మరింత ముందంజలో ఉంచేందుకు కృషి చేస్తానని రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది.

## గడప గడపకూ ఎమ్మెల్యే అరూరి

### -సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే అరూరి



**వరంగల్, ఆగస్టు 23, మనం న్యూస్ :** దేశంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట మున్సిపా లిటీ పరిధిలోని పలు తండాలు, కాలనీలకు చెందిన 21 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 21 లక్షల 02 వేల 436 రూపాయలు, 5 గురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 2 లక్ష 93 వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే అరూరి రమేష్ లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. మండల ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతి కార్యక్రమాన్ని....

**మొదటి పేజీ తరువాయి....** స్నేహపూర్వకంగానే ఉంటూ, వారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ, సమాజ భాగస్వామ్యాన్ని కూడా కల్పించి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ మూడు రోజుల శిక్షణలో పొందుపరిచిన అంశాలను సంక్షిప్తంగా వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్కిల్ స్టార్క్ ఇంటర్నేషనల్ స్కూలు కరస్పాండెంట్ అనుపురావు, జిల్లా రిసోర్స్ పర్సన్లు రామకృష్ణ, పట్టాభి, వేణు, ఆనంద్, మనోహర్ నాయక్, స్థానిక మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణంరాజు, మధుసూదన్ రెడ్డి, జ్ఞానేశ్వరి, సంపత్, నరేందర్ రెడ్డి, సంపతి, మహేష్ , గౌస్ పాషా పాల్గొన్నారు.

ఉన్నతి కార్యక్రమం పై ప్రధానోపాధ్యాయులందరికీ క్విజన్ నిర్వహణ ..

మూడు రోజులపాటు నిర్వహించిన ఉన్నతి కార్యక్రమ శిక్షణకు సంబంధించిన అంశాలపై జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు అందరికీ కూడా శిక్షణ కార్యక్రమాన్ని బేస్ చేసుకొని క్విజ్ పోటీని నిర్వహించారు. ఆన్లైన్ ద్వారా నిర్వహించిన ఈ పోటీలో ప్రధానోపాధ్యాయులు చక్కటి ప్రతిభ కనపరిచారని, ఈ విజ్ఞానాన్ని తమ విద్యార్థుల శ్రేయస్సు కోసం ఉపయోగించాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

# నాన్ లేఅవుట్ వెంచర్ చేసేవారిపై కఠిన చర్యలు



**వరంగల్, మనం న్యూస్ :** నాన్ లేఅవుట్ వెంచర్లు చేసేవారిపై కఠిన తప్పవని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. వరంగల్ జిల్లా ఐనవోలు మండలం పంథిని, పున్నెలు గ్రామాల పరిధిలో అక్రమ వెంచర్ల ఏర్పాటు విషయం చైర్మన్ దృష్టికి రాగా... ఆయన బుధవారం రోజున కుడా అధికారులను ఆదేశించారు. పంథిని గ్రామంలోని సర్వే నంబర్ 26 లో లోకేష్, సాగర్ రెడ్డి అనే వ్యక్తులు దాదాపు 6 ఎకరాల్లో ఏర్పాటు చేసిన అక్రమ వెంచర్ లో ఏర్పాటు చేసిన హద్దు రాళ్లను కుడా సిబ్బంది తొలగించారు. ప్రహరీ కూల్చివేశారు. సదరు వ్యక్తులకు నోటీసులను సైతం అందజేశారు. అలాగే పున్నెలు సర్వే నంబర్ 81 లో రెండు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన వెంచర్తో పాటు అదే గ్రామ పరిధిలోని 583 సర్వే నంబర్ 20 గుంటలు విస్తీర్ణంలో ఉన్న మరో నాన్ లేఅవుట్ వెంచర్ కుడా అధికారులు చర్యలు చేపట్టారు. భూ యజమానులకు నోటీసులు అందజేశారు. ఎవరు నాన్ లేఅవుట్ వెంచర్లు చేసిన ఉపేక్షించబోమని, కఠిన చర్యలు చేపడతామని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ ఏర్పాటు చేసిన కుడా అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అంతే కాకుండా నాన్ లేఅవుట్ ప్లాట్లను కొనుగోలు చేసి వినియోగదారులు ఇబ్బందులు పడద్దని సలహా ఇచ్చారు. గృహ నిర్మాణ అనుమతులు, మౌలిక వసతుల లేమీతో ఇబ్బందిపడుతున్నారని వివరించారు. భూ యజమానులు ఎవరైనా వెంచర్ ఏర్పాటు చేయదలిస్తే కుడా ఆధ్వర్యంలో పబ్లిక్ – ప్రైవేట్ పార్టనర్షిప్ పద్ధతిలో వెంచర్లను ఏర్పాటు చేస్తున్నామని ,ఇటీవలే ఉనికిచర్లలో సైతం కుడా లేఅవుట్ వేంచర్ ఏర్పాటు చేసి అమ్మకాలు జరిపిన విషయాన్ని గుర్తు చేశారు. కావున వినియోగదారులెవరూ నాన్ లేఅవుట్ వెంచర్లలో ప్లాట్లను కొనుగోలు చేయరాదని విజ్ఞప్తి చేశారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా బ్రహ్మాండమైన అభివృద్ధి

**- 39 వ డివిజన్ లో 2 కోట్ల 62 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**

**- కనీవినీ ఎరగని రీతిలో నియోజకవర్గ అభివృద్ధి... ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్, ఆగస్టు 23, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో 4 వేల కోట్ల నిధులతో అద్భుత ప్రగతి సాధిస్తున్నామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. నియోజకవర్గంలోని 39 వ డివిజన్ లో కార్పొరేటర్ సిద్ధం రాజు ఆధ్వర్యంలో బుధవారం 2 కోట్ల 62 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ కి తూర్పు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉందని అందుకే మనకు అత్యధిక నిదుకు కేటాయించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 39 వ డివిజన్ ఏకశిలా నగర్, కాశీ కుంట,విద్యానగర్, డివిజన్ లో అన్ని ప్రాంతాలను గొప్పగా అభివృద్ధి చేస్తున్నామన్నారు ప్రజల అభ్యున్నతి, నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా తాను రాజకీయాల్లోకి వచ్చానని అందుకే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచామని ఎమ్మెల్యే తెలిపారు.కాంగ్రెస్ పాలకులు అభివృద్ధి చేయడం చేతకాలేదని కానీ ఇప్పుడు కల్లబొల్లి మాటలు చెప్తూ ప్రజలను మభ్యపెట్టడానికి వస్తున్నారని వారి తీరుని ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. మరోమారు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నామని తనని మరింత మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సిద్ధం రాజు, డివిజన్ అధ్యక్షులు బొరిగం నర్సింగం, కాలనీ అధ్యక్షులు గొర్రె చేరాలు, వంటల మల్లక్క, అచ్చ వినోద్ కుమార్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## దేశానికే ఆదర్శంగా....

అరూరి రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. అత్యధిక పింఛన్లు ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదనీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారికీ నెలకు అందించే పెన్షన్ ను 3116 నుండి 4116 రూపాయలకు పెంచినట్లు వెల్లడించారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో 5,265 మంది వికలాంగులకు నెలకు 2 కోట్ల 11 లక్షల 44 వేల 240 రూపాయలను కేటాయిస్తున్నట్లు వివరించారు. అలాగే దివ్యాంగులకు పెన్షన్ పెంచడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 11 వేల 656 మంది దివ్యాంగులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. పెన్షన్ పెంపు వల్ల నెలకు 205 కోట్ల 48 లక్షలు ఆసరా కింద రాష్ట్రంలోని దివ్యాంగులకు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మరియు పర్వతగిరి మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,వికలాంగులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్, ఆగస్టు 23, మనం ప్రతినిధి :** ఎవరెన్ని కుట్రలు చేసిన, ప్రతిపక్షాలు తలకిందులుగా తపస్సు చేసిన, రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆర్ అని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండలోని వారి నివాసంలో సంగెం మండలంలోని పలుగ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణను సాధించిన కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, దేశానికే ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. సీఎం కేసీఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వ పనితీరును ప్రజలు మెచ్చారని, ఇంత జనరం జకంగా, ప్రజోపయోగంగా పరిపాలన చేసిన సీఎంలు గతంలో రాలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో మళ్లీ రావాలని, ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. నాపై నమ్మకంతో మరోసారి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించినందుకు సిఎం కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదా రులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆహ్వానించిన ఎమ్మెల్యే వినయ్ భాస్కర్



**హనుమకొండ, ఆగస్టు 23, మనం న్యూస్ :** హనుమకొండ వడ్డేపల్లి పోచమ్మ బోనాలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బుధవారం ఆహ్వానించారు.

## 30 రోజులు గడుస్తున్న నిందితుని అరెస్టు చేయకపోవడం దారుణం



**కాటారం, ఆగస్టు 23, మనం న్యూస్ :** అట్రాసిటీ కేసులో 30 రోజులు గడుస్తున్న నిందితున్ని అరెస్టు చేయకపోవడం దారుణమని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ బుధవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన దళిత సర్పంచ్ పులిపాక నగేష్ గత నెల 24 న గ్రామ అభివృద్ధి పనుల్లో భాగంగా స్మశానవాటిక, డంపింగ్ యార్డ్ తదితర అభివృద్ధి పనులు నిర్వహిస్తుండగా, అన్నం రాజమల్లు అనే వ్యక్తి కులం పేరుతో దూషిస్తూ అభివృద్ధి పనులను అడ్డుకుంటే సర్పంచ్ ముత్తారం పిఎస్ లో ఫిర్యాదు చేయగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారఅని, గ్రామస్తుల సమక్షంలో విచారణ చేశారని కులం పేరుతో దూషించారని విచారణలో తేలిందని, 30 రోజులు గడుస్తున్న నిందితుని అరెస్టు చేయకపోవడం దారుణమని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. దళితులను కించపరిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## దివ్యాంగులకు అండగా నిలిచిన బిఆర్ఎస్ ప్రభుత్వం..

**-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**
**-దివ్యాంగులకు పెంచిన పెన్షన్ ప్రొసీడింగ్స్ కాపీలు**
**-పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా**



**పరకాల, ఆగస్టు 23, మనం న్యూస్ :** దివ్యాంగులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిలిచిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం పరకాల క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులకు ప్రభుత్వం నూతనంగా పెంచిన పెన్షన్ ప్రొసీడింగ్స్ కాపీలను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు నెలనెలా అందించే పింఛన్ రూ. 3016 నుంచి రూ. 4016 కు రాష్ట్ర ప్రభుత్వం పెంచుతూ ఇటీవల ఉత్తర్వులు విడుదల చేయడమే కాకుండా, ఈ నెల నుంచే పెంచిన పింఛన్‌ను అందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. దివ్యాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా దివ్యాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న దీనావస్థను గమనించిన సీఎం కేసీఆర్ వారికి అండగా ఉండటానికి ఈ మహోత్తరమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ సమావేశంలో దివ్యాంగులతో కాసేపు ముచ్చటించి, వారీ సమస్యలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నాణ్యతను పట్టించుకోని ప్రభుత్వం

**-పట్టించుకోని అధికార పార్టీ కార్పొరేటర్**
**-నడుం బిగించిన సామాన్యుడు**



**కాజీపేట, ఆగస్టు 23, మనం న్యూస్ :** హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని డిజిల్ కాలనీ కూడలిలో హైదరాబాద్ నుండి హనుమకొండ వెళు ళ్ళ మార్గము అధికార పార్టీకి చెందిన 47 వ డివిజన్ కార్పొరేటర్ నివాస స్థలానికి దగ్గరగా, రోడ్డు మధ్యలో మొన్న కురిసిన భారీ వర్షాలకు రోడ్డు మధ్యలో గుంట ఏర్పడింది. అ గుంటలో పడ్డ ద్విచక్ర వాహనదారులు దెబ్బలు తగిలించుకోవడం సాధారణంగా మారింది. కాగా, బుధవారం ఉదయం పాఠశాలకు వెళ్లే విద్యార్థి సైకిల్ తో ఆ గుంతలో పడి గాయాలపాలైన దృశ్యం చూసిన స్థానిక సామాన్య పౌరుడు సిరాజుద్దీన్ వెంటనే స్పందించి తన సొంత డబ్బుతో సిమెంటు, ఇసుక, కాంక్రీట్ కొనుగోలు చేసి తానే స్వయంగా ఆ గుంతను పూడ్చి వేశాడు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికలపై ఉండే దృష్టి ప్రజా సమస్యలపై స్పందించాలని ప్రజలు కోరుచున్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు

**-గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి**



**దేవరుప్పుల/పర్వతగిరి, ఆగస్టు 23, మనం న్యూస్ :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు సింగరాజుపల్లి గ్రామానికి చెందిన కత్తుల సోమిరెడ్డి, యువ నాయకులు కత్తుల ప్రదీప్ రెడ్డి, ఆకుల పృథ్వి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. మంత్రి స్వగ్రామం వరంగల్ జిల్లా పర్వతగిరిలోని వారి నివాసంలో ఈ చేరిక జరిగింది. ఈ సందర్భంగా కత్తుల సోమిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో సీఎం కెసిఆర్ ప్రభుత్వం, పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు తాము ఆకర్షితులమై, అభివృద్ధిలో భాగస్వాములము కావడానికి బిఆర్ఎస్ లో చేరుతున్నట్లు చెప్పారు. మన ప్రాంతంలో ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి ని చూసి రాబోయే ఎన్నికల్లో దయన్న అధిక మెజారిటీ తో గెలిపించేందుకు తన వంతు బాధ్యతగా పని చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలియజేసారు. పార్టీలో కొత్తగా చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మేకపోతుల నర్సింహులు, పిఏసిఎస్ ఛైర్మన్ లింగాల రమేష్ రెడ్డి, నాయకులు బస్వ మల్లేశం, పల్లా సుందర్ రాం రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, సింగరాజు పల్లి సర్పంచ్ గోపాల్ దాసు, మల్లేష్, నాయకులు అన్నారపు యాదగిరి, రచ్చ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ విద్యాశాఖ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని విద్యా కమిటీ తీర్మానం

**-మూడు నెల్లుగా విద్యకు దూరం చేసిన అధికారుల జీతాలు వెనక్కి తీసుకోవాలని సర్పంచ్ డిమాండ్**
**-సొంత డబ్బులతో వాలంటీర్ ని ర్పాటు చేస్తూ తీర్మానం**
**ఏజెన్సీ విద్య పైన సోయి లేని ఎమ్మెల్యే**



**వెంకటాపురం నుగూరు, ఆగష్టు 23, మనం న్యూస్ :** కాయకష్టం చేసి ప్రభుత్వానికి పన్ను కడితే ప్రభుత్వం పేద గిరిజనులకు నాణ్యమైన విద్యను అందిచడంలో తీవ్ర వైఫల్యం చెందుతోందని నర్సింహా మూర్తి ఆరోపించారు. బుధవారం పర్శిక గూడెం గిరిజన ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లి తండ్రుల సమావేశం సర్పంచ్ నర్సింహామూర్తి అధ్యక్షతన జరిగింది. పాఠశాలలో 17 మంది గిరిజన విద్యార్థులు ఉంటే ఒకే ఉపాధ్యాయుడు బోదిస్తే చదువు ఎలా వస్తుందని, ఈ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయుడిని వేరే పాఠశాలకు పంపించడం పైన కూలంకుశంగా చర్చించారు. పిల్లల సామర్థ్యాలను సర్పంచి నర్సింహామూర్తి పరీక్షించారు. చదవడం రాయడంలో వెనకబడి ఉన్నట్టు గమనించారు. పాఠశాల విద్యాకమిటి చైర్మన్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ లకు తెలియకుండా పాఠశాల ఉపాధ్యాయుడు అయిన అట్టం దామోదర్ ని ఎస్ఈఆర్పి గా బయటికి పంపించడం విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘించినట్లు పేర్కొన్నారు. ఐటీడీఏ విద్యా శాఖా అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయుడిని తమ ఇష్టానుసారంగా పంపించినందుకు గాను వారి పైన శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని, గిరిజన సంక్షేమ శాఖా కార్యదర్శిని కోరుతూ తీర్మానము చేశారు. పాఠశాలలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని నిర్వీర్యం చేటున్నట్లు కమిటీ భావించింది. అదేవిధంగా చిరుతపల్లి జిపిఎస్ పాఠశాలలోని 49 మంది విద్యార్థుల తల్లితండ్రులు సమావేశం అయి సర్పంచ్ నర్సింహామూర్తి ఆధ్వర్యంలో తమ సొంత డబ్బులతో ప్రత్యేకంగా విద్యా వాలంటీర్ ని ఏర్పాటు చేసుకున్నట్లు మరో తీర్మానం చేశారు. ఒక్కో విద్యార్థి కుటుంబం నెలకు 150 రూపాయలు, సర్పంచి 500 వందల రూపాయలు చందా వేసుకొని, నెలకు ఆరు వేల రూపాయలు వేతనంగా చెల్లించనున్నట్లు తీర్మానంలో పొందు పరిచారు. విద్యా వాలంటీర్ గా నల్లేబోయిన గోవర్ధన్ నియమించారు. అనంతరం సర్పంచ్ నర్సింహామూర్తి మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందక పోవడం వల్లనే విద్యలో రాణించలేక పోతున్నట్లు తెలిపారు. గిరిజన సబ్ ప్లాన్ నిధులను ప్రభుత్వం దుర్వినియోగం చేసి, గిరిజన విద్యకు నీళ్లు వొదులు తున్నట్లు విమర్శలు గుప్పించారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులన్నీ ప్రభుత్వం స్వాహా చేస్తున్నప్పటికీ గిరిజన ఎమ్మెల్యే లకు ఏమాత్రం సోయి లేదన్నారు. రిజర్వేషన్ తో గెలుపొందిన శాసన సభ్యులు పోదేం వీరయ్య గిరిజన ప్రాంత విద్య పైన దృష్టి పెట్టక పోవడం వల్ల ఆదివాసీలు మరింత దోపిడీ, దౌర్జన్యాలకు గురి అవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలు చదువు కుంటే తమ హక్కులు,చట్టాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని నాణ్యమైన విద్యను అందివ్వడం లేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక గిరిజన విద్యార్థులు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్యను పొందటం విద్యార్థుల హక్కు అన్నారు. ఆ హక్కులను పాలకులు, ప్రభుత్వ అధికారులు హరిస్తున్నారని మండిపడ్డారు.

## ఎమ్మెల్యే ఆరూరికి శుభాకాంక్షలు తెలిపిన హసన్‌పర్తి జర్నలిస్టులు



**హసన్‌పర్తి, ఆగస్టు 23, మనం న్యూస్ :** వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ కు మూడవసారి ముఖ్యమంత్రి కేసీఆర్ వర్ధన్నపేట నియోజకవర్గము శాసనసభకు పోటీ చేసేందుకు టికెట్ కేటాయించినందుకు మంగళవారం హసన్‌పర్తి జర్నలిస్టులు హనుమకొండలోని ఎమ్మెల్యే ఆరూరి రమేష్ నివాసంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సయ్యద్ అహ్మద్, గోలే రవీందర్, నదునూరి బాబు, గడ్డం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు ఓ వరం..

**-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**హనుమకొండ నక్కలగుట్ట, ఆగస్టు 23, మనం న్యూస్ :** సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు ఓ వరమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. హనుమకొండలోని వారి నివాసంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది వ్యాధిబాధితులకు గాను రూ.7,72,500/- విలువచేసే సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం, సీఎం కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు ఎన్నటికీ మరిచి పోలేరన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకం.. ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో నడిచేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల మద్దతు కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం, పరకాలలో గులాబీ జెండా మరోసారి ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నరేందర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కుడా చైర్మెన్



**వరంగల్, ఆగస్టు 23, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని రెండవ సారి ప్రకటించిన సందర్భంగా శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని కుడా చైర్మెన్ సుందర్ రాజు యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పాలకుర్తి, వల్మీడి ఆలయాలకు బూర విద్యాసాగర్ గౌడ్ భూరి విరాళం



**పాలకుర్తి, ఆగస్టు 23, మనం న్యూస్ :** రిటైర్డ్ డిఈఓ, ఆదర్శ లా కాలేజీ కరెస్పాండెంట్ బూర విద్యాసాగర్ గౌడ్ పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయానికి 5 లక్షల రూపాయలను, అలాగే వల్మీడి శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయానికి 3 లక్షల రూపాయలను విరాళంగా ఇచ్చారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి బుధవారం బూర విద్యాసాగర్ గౌడ్ సంబంధిత చెక్కులను అందజేశారు. భక్తితో ఉడుతా భక్తిగా తాను ఈ నిధులు అందజేస్తున్నట్లు చెప్పారు. ఆలయాల అభివృద్ధికి మంత్రి చేస్తున్న కృషికి తనవంతుగా సహాయంగా ఈ సాయం చేస్తున్నట్లు చెప్పారు. కాగా, తన నియోజకవర్గంలోని ఆలయాలకు విరాళం ఇచ్చిన బూర విద్యాసాగర్ గౌడ్ ను ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభినందించారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వానికి తోడుగా మరికొందరు దాతలు ముందుకు రావాలని కోరారు.

## కిట్స్ వరంగల్ లో బిటెక్ విద్యార్థుల కోసం ఇంటరాక్టివ్ సెషన్‌లు





**-రెండు సెమినార్‌లని 5 వేదికలలో నిర్వహణ**

**వరంగల్, ఆగస్టు 23, మనం న్యూస్ :** కిట్స్ వరంగల్ మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థుల కోసం ఇంటరాక్టివ్ సెషన్ల తో రెండు సెమినార్‌లను 2023 ఆగస్టు 23 న (బుధవారం) ఆడిటోరియం, సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్, మెకానికల్ ఇంజనీరింగ్ సెమినార్ హాల్, న్యూ సెమినార్ హాల్, సివిల్ సెమినార్ హాల్ వంటి ఐదు వేదికలలో స్టూడెంట్ ఇండక్షన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని ఎల్ఐటి మైండ్ ట్రీ, ప్రోగ్రామ్ అండ్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ వైఎస్ఎస్ఎస్ కెకె చక్రవర్తి ఎం కిరణ్ కుమార్, హెచ్ఆర్ టాలెంట్, అక్విజిషన్ టీమ్, హైదరాబాద్ వారు సంయుక్తంగా అందించిన గోల్ సెట్టింగ్, కెరీర్ ప్లానింగ్ అనే మొదటి సెమినార్, రెండవ ఇంటరాక్టివ్ సెషన్ "లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్" బారుపాటి గోపి ప్రముఖ సైకాలజిస్ట్, వరంగల్ వారు ముఖ్య స్పీకర్స్ గా ఇచ్చారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎంపి., కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, అధ్యాపకులు, సిబ్బందిని ఇట్టి ప్రోగ్రాం ను నిష్ణాతులైన పరిశ్రమ నిపుణులచే చేపట్టి నిర్వహించినందుకు అభినందించారు. హైదరాబాద్‌లోని ఎల్ఐటి మైండ్ ట్రీ, ప్రోగ్రామ్ అండ్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ వైఎస్ఎస్-ఎస్ కెకె చక్రవర్తి ప్రకారం, (లటరల్ స్కిల్) పార్శ్వ నైపుణ్యం ప్రస్తుత పరిశ్రమ దృష్టాంతంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఎన్ నంబర్ దశల సంఖ్యకు బదులుగా తక్కువ దశల ద్వారా పరిష్కరించబడిన వాస్తవ ప్రపంచ సమస్య పార్శ్వ నైపుణ్యం కిందకు వస్తుంది. పరిశ్రమ అవసరాల స్కిల్ సెట్‌లో సమస్య పరిష్కార సామర్థ్యాలు, క్రిటికల్ థింకింగ్, సృజనాత్మకత, వినూత్న మనస్తత్వం, అడాప్టబిలిటీ, టీమ్ వర్క్, సాంకేతిక నైపుణ్యాలు ఉంటాయి. పరిపూర్ణ ఇంజనీర్లుగా ఎదగడానికి, వారి కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్, ఇన్నోవేటివ్ థింకింగ్, టెక్నికల్ స్కిల్స్, మేనేజిరియల్ అటిటుడ్, ఇంటరాక్టివ్ సామర్థ్యాలు, బలమైన హ్యూమన్ రిసోర్స్ బేస్ ను పెంపొందించే సాధనంగా ఉపయోగపడుతుంది. ఈ సందర్భంగా ప్రముఖ సైకాలజిస్ట్, వరంగల్ బరుపాటి గోపి మార్పు నిర్వహణ, వ్యక్తుల మధ్య నైపుణ్యాలు, అడాప్టబిలిటీ, ఫ్లెక్సిబిలిటీ, సంఘర్షణ నిర్వహణ, వైవిధ్య నిర్వహణ, మూడ్ మేనేజ్‌మెంట్, ఆకాంక్ష నిర్వహణ, ఒత్తిడి నిర్వహణ, మాతృ పదాల అంగీకారం వంటి అంశాలను హైలైట్ చేశారు. ఫెయిల్యూర్ అనేది సోపానం కాదని, అది మీ ఉజ్వల భవిష్యత్తుకు నేర్చుకోగలదశ అని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ వి రాజగోపాల్, డీన్ టి అండ్ పి ప్రొ వై పురందర్, మేనేజర్ కార్పోరేట్ రిలేషన్స్ ఇ కిరణ్ కుమార్, వివిధ విభాగాల విభాగాధిపతులు డాక్టర్ డి. ప్రభాకరా చారి, డాక్టర్ కె శివశంకర్, ఎస్ఐపీ కన్వీనర్లు డాక్టర్ పి. ప్రభాకర్ రావు, డాక్టర్ ఆర్. శ్రీకాంత్, ఇంటర్న్‌షిప్‌లు, ఎంఓయూ ల ఇన్‌ఛార్జ్ సెల్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ వి. రామయ్య, ఐక్యూఎసి చైర్మన్, ప్రొఫెసర్ సి. వెంకటేష్, పరీక్షల నియంత్రణాధికారి, ప్రొ పి. కామాక్షి, డాక్టర్ చంద్రభాయి (టిపిఓ), డాక్టర్ కె రాజేంద్ర ప్రసాద్, పిఆర్ఓ, 858 మంది విద్యార్థులు, సిబ్బంది హాజరయ్యారు.

## నిరుపేద పిల్లలకు స్టడీ మెటీరియల్ దుప్పట్లు అందించిన మడికొండ రఘుపతి




**పరకాల, ఆగస్టు 23, మనం న్యూస్ :** నిరాశ్రయులుగా ఊర్ల చివర్లో గుడిసెల్లో నివసిస్తున్న పలు పేద కుటుంబాలకు దుప్పట్లు అందించడం తోపాటు వారి పిల్లలు కు పుస్తకాలు నోట్స్ పెన్నులు పెన్సిల్స్ తదితర వస్తులు ప్రజా సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మడికొండ రఘుపతి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మడికొండ రఘుపతి మాట్లాడుతూ పేద పిల్లలకు జీవితంలో చదువు చాలా ముఖ్యమని కావున మా వంతు సహాయంగా ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. అలాగే చదువు ప్రాముఖ్యతను పెరెంట్స్ కు వివరించామని అన్నారు కొన్ని కుటుంబాలకు దుప్పట్లు స్టడీ మెటీరియల్ మరియు దుప్పట్లు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ వేదిక నాయకులు పుచ్చ సమ్మయ్య, శనిగరపు శ్రీనివాస్, అశోక్, శ్రీలత, మౌనిక, ఉమాదేవి తదితరులు పాలొగొన్నారు

# బిజెపి నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

### -కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అరూరి

**వరంగల్ రూరల్, ఆగస్టు 23, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 2 వ డివిజన్ వంగపహాడ్ గ్రామానికి చెందిన బీజేవైఎం యూత్ ప్రెసిడెంట్ గోనెల శ్రీకాంత్ బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వీరితోపాటు గుర్రపు రాజు, నిరంజన్, చేరాలు, కుమారస్వామి, దేవేందర్, రవీందర్, సుమన్, అశోక్, అనిల్ పార్టీలో చేరడం జరిగింది వీరందరికీ ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ రాజేష్, మాజి కార్పొరేటర్ బానోత్ కల్పన సింగులాల్, డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నాయకులు కుమార్, గ్రామ అధ్యక్షుడు శ్రీను, సీనియర్ నాయకులు భాస్కర్, కొండ రాజు తదితరులు పాల్గొన్నారు...



**బిఆర్ఎస్ లో చేరికలు ... కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అరూరి**

గ్రేటర్ వరంగల్ 14 వ డివిజన్ ఎనుమాముల కి చెందిన పలువురు యువత బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీ లో చేరినవారిలో గనిపాక శివ, బూతం రాజు, రఫీ, రాజేశ్, కాదర్, నటరాజ్, కొమురయ్య, ముకేష్, ఐలయ్య, శ్రావణ్ తదితరులు పార్టీలో చేరడం జరిగింది వీరందరికీ ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### ఎంపీపీ తేజావత్ గోవర్ధన్

**నర్మెట్ట, ఆగస్టు 23, మనం న్యూస్ :** మహిళలు ఆర్థికంగా ఎదిగి అన్ని రంగాలలో రాణించాలని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ అన్నారు . ఉషశ్రీ మండల సమాఖ్య 15 వ వార్షికోత్సవం సందర్భంగా ఎర్ర సుప్రియ అధ్యక్షతన స్త్రీ శక్తి భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పావలా వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ముందడుగు వేయాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని రంగాల వారికి చేయూతనిస్తున్నాయని తెలిపారు. అనంతరం సమాఖ్య అధ్యక్షురాలు ఎర్ర సుప్రియ మాట్లాడుతూ 26 గ్రామైక్య సంఘాలు 566 చిన్న సంఘాలలో 6348 సభ్యుల అందరి సమిష్టి కృషితో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూపాయలు 1 కోటి 92 లక్షలు టర్నోవర్ తో 62 లక్షల లాభాలతో సమాఖ్య అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఎం కే. నాగేశ్వరరావును ప్రజాప్రతినిధులు, సంఘ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో జడ్పిటిసి మాలోత్ శ్రీనివాస్, జెడ్పి కోఆప్షన్ ఎండి గౌస్, ఎంపీడీఓ ఎంపీ ఖాజా మొహీనుద్దీన్, తహసిల్దార్ మున్ననూరి వెంకన్న, ఐబి ఏపీఎం మాదారపు రవి, సీసీ లు కవిత, యాదగిరి, కుమారస్వామి, సోములాల్, కనకరాజు, ప్రమోద్, సమాఖ్య కార్యదర్శి వడ్లూరి ప్రేమలత, కోశాధికారి లక్కిరెడ్డి రాధిక, గ్రామైక్య సంఘాల అధ్యక్షులు, వివోఏ లు తదితరులు పాల్గొన్నారు.




# విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇంచార్జి మడిపల్లి శ్యామ్

**నర్మెట్ట, ఆగస్టు 23, మనం న్యూస్ :** ప్రభుత్వాలు, రాజకీయ పార్టీ లు మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని వర్గీకరణలో చూస్తూ మొండి చెయ్యి చూపిస్తూ మోసం చేస్తున్నాయని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జనగామ జిల్లా ఇంచార్జి మడిపల్లి శ్యామ్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలోని మండల ఇంచార్జి గువ్వల రవి అధ్యక్షతన వినాయక గార్డెన్ లో బుధవారం ఏర్పాటు చేసిన హాజరై మడిపల్లి శ్యామ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం మాదిగలంతా ఏకతాటిపైకి వచ్చి వర్గీకరణ లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వారు అన్నారు దాంట్లో భాగంగా కమిటీ నిర్మాణాలను త్వర త్వరగా పూర్తిచేసి హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనలో సేవకులంతా సమిదల్లాగా పోరాటం చేయాలని ప్రతి ఒక్కరూ వారి వారి గ్రామాలలో కమిటీలు వేసి మన ఐక్యతను చాటాలని మనల్ని మోసం చేస్తున్న ప్రభుత్వాలను ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు ఎస్సీ వర్గీకరణ చేస్తామని మోసం చేస్తున్న ప్రభుత్వాలకు చెంపపెట్టుగా హైదరాబాదులో జరిగే విశ్వరూపం మహాసభ ఉండబోతుందని, 12 శాతం ఉన్న మాదిగలను మోసం చేయాలని చూస్తే ఏ పార్టీ అయినా రాజకీయంగా సమాధి కాక తప్పదని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ పార్లమెంట్లో చట్టబద్ధత తీసుకురావడం ద్వారా ఎస్సీలలో ఉండబడుతున్నటువంటి 59 కులాల హక్కులను కాపాడిన వారు అవుతారని వారి జీవితాలలో వెలుగు నింపడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అనేక సందర్భాలలో దళితుల సాధికారతయని దళితుల సంక్షేమ మాకేయమని ప్రభుత్వాలు హామీలు ఇస్తున్న క్షేత్రస్థాయిలో వాటిని అమలుపరిచే దిశగా ప్రభుత్వాలు ఫెయిల్ అవుతున్నాయని అన్నారు. ఎస్సీలకు కావాల్సిన వర్గీకరణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కో ఇంచార్జి బుంజురు విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు చుంచు రాజు, జిల్లా నాయకులు గద్దల కిషోర్, కొంపెల్లి అంబేద్కర్, నర్మెట్ట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బచ్చాల వంశీ, జిల్లా సీనియర్ నాయకులు పాకాల బాలయ్య, ఇరుగు కృష్ణమూర్తి, కొంపెల్లి నరేష్, కొలెపాక రామకృష్ణ, కొలెపాక ప్రవీణ్, రంజిత్, జీవీఎస్ నాయకులు భూక్యా రామ్ లాల్, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాపురంలో బిజెపి ఎమ్మెల్యే ప్రవాస్ కార్యక్రమం



**వెంకటాపురం నుగూరు, ఆగస్టు 23, మనం న్యూస్ :** ఎమ్మెల్యే ప్రవాస్ యోజనా లో భాగంగా వెంకటాపురం మండలం మార్కెట్ యార్డ్ లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీ ప్రతాప్ సీహ నాయక్ కి పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా చొక్కాల వెంకటాపురం మార్కెట్ యార్డ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం మండల అధ్యక్షులు అట్లూరి రఘురాం అధ్యక్షతన సభ ప్రారంభింపబడింది. ఈ సమావేశానికి భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ గొల్లకోటి త్రినాధరావు రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు వెంకటాపురం ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, సీనియర్ కార్యకర్త సంక వేమసుందర్, సీనియర్ కార్యకర్త చెరుకూరి ప్రసాద్ విచ్చేశారు.ముఖ్య అతిధులు అయినటువంటి ప్రతాప్ సింహ నాయక్ మాట్లాడుతూ పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని రానున్న ఎన్నికలలో భద్రాచలం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీని గెలిపించాల్సిన బాధ్యత భారతీయ జనతా పార్టీ కార్యకర్తలపై ఉన్నదని ప్రతి కార్యకర్తని పార్టీ గుర్తిస్తుందని దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం నియోజకవర్గం కచ్చితంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఈ సందర్భంగా కేంద్ర సంక్షేమ పథకాల గురించి బూత్ స్థాయిలో ప్రతి ఒక్క గ్రామంలో ప్రచారం చేయాలని ప్రతి ఇంటికి నరేంద్ర మోడీ పథకాలు అందుతున్నాయని చెప్పాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ మోర్చా అధ్యక్షులు భూత అధ్యక్షులు శక్తి కేంద్ర ఇంచార్జులు, జిల్లా నాయకులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



## ఎమ్మెల్యే నరేందర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఒగ్లాపూర్ పీఠాధిపతి సైలాని బాబా



**వరంగల్ శివనగర్, ఆగస్టు 23, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ మరోమారు ఎమ్మెల్యే నరేందర్ ని ప్రకటించిన సందర్భంగా ఒగ్లాపూర్ పీఠాధిపతి సైలాని బాబా, వారి అనుచరులు మోహిన్ శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# గృహ లక్ష్మీ నిబంధనలు సడలించకపోతే ఉద్యమిస్తాం

**-రాబోయే ఎన్నికల్లో మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదు.**
**-తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ పూర్ణ చారి**



**పరకాల, ఆగస్టు 23, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గ ప్రజలందరికీ గృహలక్ష్మి నిబంధనలు సడలించకపోతే రాబోయే ఎన్నికలలో మహిళల అగ్రహానికి గురికాక తప్పదని 9 వ వార్డు కౌన్సిలర్, ఓబిసి హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి పూర్ణచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి దరఖాస్తుదారులకు రిజిస్ట్రేషన్ పట్టా కావాలని నిబంధన పరకాల నియోజకవర్గ ప్రజానీకానికి తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎలాగైత ఇందిరమ్మ పథకాన్ని వర్తింపజేసి గృహ నిర్మాణాలకు స్థలాలను ఇచ్చి, సొంత జాగల్లో గృహ నిర్మాణాలు చేసుకునేందుకు పథకాన్ని అమలుపరిచారో అలాగే ఇప్పుడు కూడా ఉన్నతాధికారులు దీనిపై ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉన్నత అధికారులకు తెలియ చేశారు సొంత జాగా ఉన్న వారికి గృహలక్ష్మి పథకం అమలు అవుతుందంటున్నారు, అసలు సొంత జాగా లేని వారు నిరుపేదలు పరిస్థితి ఏంటి అని ప్రజల తరపున ప్రశ్నిస్తున్నారు గృహలక్ష్మి అర్హులందరికి వర్తింప చేయకపోతే వచ్చే ఎన్నికల్లో మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి వచ్చే ఎన్నికల్లో గెలుపొందేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు. ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ కూడా సక్రమంగా జరగలేదని, డ్వాక్రా సంఘాల ద్వారా అప్పులు తీసుకున్న నా ఆడబిడ్డలకు కూడా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికలలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని, పరకాల లో బిజెపి ఎమ్మెల్యే గెలవడం ఖాయమని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రామరాజ్యం వస్తుందని అన్నారు

# కెసిఆర్ ముదిరాజులకు చేసింది ఏమీ లేదు

**-60 లక్షల జనాభా కలిగిన మాకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదు**
**-రానున్న ఎన్నికలలో ముదిరాజుల సత్తా ఏమిటో చూపిస్తాం**
**-ముదిరాజ్ మహాసభ స్టేషన్ ఘన్పూర్ అధ్యక్షుడు నీల లింగం**



**స్టేషన్ఘన్పూర్, ఆగస్టు 23, మనం న్యూస్ :** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించాము ఈ రాష్ట్రంలో 60 లక్షల జనాభా కలిగిన మాకు కనీసము ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా మాయమాటలతో కేసీఆర్ ముదిరాజులను మభ్యపెడుతున్నాడని రానున్న శాసనసభ ఎన్నికలలో ముదిరాజ్ మహాసభ సభ్యుల ముదిరాజ్ కుటుంబాల సత్తా ఏమిటో నిరూపిస్తామని స్టేషన్ఘన్పూర్ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు నీల లింగం తీవ్రంగా విమర్శించారు. శివుని పెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ మహాసభ రమేష్ అధ్యక్షుడు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముదిరాజుల పాత్ర ఎంతో గొప్పదని పోలీస్ కృష్ణ ఎలాంటి వాళ్ళు అమరులైనారని తెలంగాణ వస్తే బతుకులు మారుతాయి అని కుటుంబాల్లో వెలుగులు నింపుతారని కలలు కన్న మాకు కనీసం ఒక ఎమ్మెల్యే టికెట్ కూడా ఇవ్వలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు ముదిరాజు మహాసభ పెద్దలు కూడా ఆయా పార్టీలలో ఉన్నవారు సంఘం కోసం పట్టించుకోవడంలేదని ఇప్పుడైనా పట్టించుకోవాలని న్యాయం జరిగే విధంగా పోరాటం చేయాలని వారు అన్నారు కెసిఆర్ లాంటి అబద్దాలకోరు ముఖ్యమంత్రిలను రానున్న ఎన్నికలలో ఓడించాలంటే గ్రామ గ్రామాన ముదిరాజులు కలిసికట్టుగా ఉండి ఐక్యతను చాటాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు ఈ సమావేశంలో సంకెళ్ల రవి కొండ వేణు పిట్టల ధర్మయ్య కుంభం ఉపేందర్ బూర్ల ఉప్పలయ్య నీల సమ్మయ్య లతోపాటు పలువురు పాల్గొన్నారు

# కడియంకు ఘన స్వాగతం..



**లింగాలఘణపురం, ఆగస్టు 23, మనం న్యూస్ :** ఎమ్మెల్యే టికెట్ కేటాయించిన తర్వాత మొదటిసారిగా నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా లింగాల ఘణపురం మండల నాయకులు.కార్యకర్తలు కడియం శ్రీహరికి నెల్లుట్ల బైపాస్ వద్ద బుధవారం భారీ స్వాగతం పలికారు. గజమాలను మెడలో వేసి శాలువాతో సత్కరించారు. ఆయనతోపాటు ఎమ్మెల్సీ పల్లె రాజేశ్వర్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ కృష్ణారెడ్డి ఉన్నారు. స్వాగతం పలకడం కోసం కనివిని ఎరగని రీతిలో మండలం నుండి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. నెలుట్ల బైపాస్ నుండి స్టేషన్ఘన్పూర్ వరకు మండల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్టేషన్ఘన్పూర్ లో నిర్వహించే సమావేశానికి భారీగా తరలి వెళ్లారు. మండల నాయకులు కార్యకర్తలు సమన్వయంతో భారీ స్వాగతం ఏర్పాటు చేయడంతో కడియం గెలుపు తధ్యమని ప్రజలుచర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంల జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, నెల్లుట్ల సర్పంచ్ స్వరూపా రాణి భూపాల్ రెడ్డి, వంగ నాగరాజు, మాజీ జెడ్పిటిసి పోకల శంకరయ్య, శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు దూసరి గణపతి, నాగేందర్, మీసాల కృష్ణ, దూసరి సోమ నరసయ్య, మార్కెట్ డైరెక్ట్ ఆంజనేయులు, బసవ గాని బాల మల్లేష్, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ గుర్రం బాలరాజు, మరి భాస్కర్ రెడ్డి, విజయ భాస్కర్, భాస్కర్ రెడ్డి, బోయిని రాజు, సర్పంచ్ శ్రీపాల్ రెడ్డి, కడారి కృష్ణ, స్రవంతి నాగరాజు, యాదమ్మ, శ్రీధర్, ఎంపిటిసిలు గోలి రాజిరెడ్డి, సిద్దు గౌడ్, మార్పు కృష్ణవేణి శ్రీనివాస్ రెడ్డి, ఎదునూరి వీరయ్య, భాస్కర్ రెడ్డి, తీగల శ్రీనివాస్, గంగాధర్, కుకట్ల మల్లయ్య, వెంకట్ రెడ్డి, గవ్వల మల్లేష్ పాల్గొన్నారు



# ఎమ్మెల్యే నరేందర్ కు శుభాకాంక్షల వెల్లువ



**వరంగల్, ఆగస్టు 23, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ను రెండవసారి ప్రకటించిన సందర్భంగా శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ముఖ్యనాయకులు, అభిమానులు, మహిళా నాయకులు, పలు సంఘాల యూనియన్లు, మైనారిటీ పెద్దలు, మైనారిటీ నాయకులు, పాస్టర్లు, పత్రికా విలేకరులు, పెద్ద ఎత్తున ఎమ్మెల్యేను కలిసి బొకేలు, శాలువారో, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు

# వర్ధన్నపేట శాసనసభ అసెంబ్లీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న బందెల రాజభద్రయ్య



**హసన్పర్తి, ఆగస్టు 23, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గం అసెంబ్లీ టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పీసీసీ ఎస్సీ సెల్ విభాగం ఉపాధ్యక్షులు హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామానికి చెందిన బందెల రాజభద్రయ్య మంగళవారం హైదరాబాద్ గాంధీ భవన్ లోని స్టీరింగ్ కమిటీ పి ఆర్ ఓ (అకౌంటెంట్) ప్రతాప్ రెడ్డికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి, మాజీ ఎంపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లు రవి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరా ఈశ్వరరావు పీసీసీ ఎస్సీ సెల్ భాగం రాష్ట్ర అధ్యక్షులు నగరగిరి ప్రీతం ఆశీస్సులతో వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట పీసీసీ ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు నగర గిరి ప్రీతం, అల్లం విజయ్, బొక్క శివతేజ, అనుగు కొండల రెడ్డి, కుర్ర పూర్ణచందర్, చిట్టి మల్ల విశాల్ , మంచాల దామోదర్ ,రౌతు మధుకర్ తదితరులు ఉన్నారు.

# ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి

**-ఎస్ఎఫ్ఐ**



**కాటారం, ఆగస్టు 23, మనం న్యూస్ :** కాటారం మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాలను ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపల్ నేలలో 4,5 ఐదు సార్లు మాత్రమే కళాశాలకు వస్తారని విద్యార్థులు తనతో చెబుతున్నారని అన్నారు, కళాశాలలో విద్యుత్ సదుపాయం లేక లైట్లు, ఫ్యాన్లు తిరగడం లేదని బాత్రూం, నీటి సదుపాయం లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గాంధీ భవన్ లో దరఖాస్తు చేసుకున్న దేవేందర్ రెడ్డి

**పరకాల, ఆగస్టు 23, మనం న్యూస్** : పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి హైదరాబాద్ గాంధీ భవన్ లో నేడు దరఖాస్తు చేసుకున్నారు. పరకాల నియోజకవర్గంలో వివిధ మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హైదరాబాద్ గాంధీ భవన్ చేరుకుని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోలాహలం మధ్య పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గాంధీ భవన్ ఇంచార్జ్ కి



అప్లికేషన్ డిడి ఫాం అందజేశారు అనంతరం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి గని కలిసి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మానిక్ రావు ఠాక్రే ని మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ అభ్యర్థిగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ వివిధ మండల పార్టీ నాయకులు మరియు నియోజకవర్గ గ్రామాల నుంచి అధ్యక్ష, కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నాకు ఉద్యోగులతో పేగు బంధం ఆత్మీయ బంధం

**-ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**వరంగల్, ఆగస్టు 23, మనం ప్రతినిధి** : టిఎన్జీఓ ఉద్యోగులు తనకు ఉద్యమ కాలం నుండి ఎంతో ఆత్మీయ అనురాగం పేగు బందంలా ముడిపడి ఉన్నదని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 'ఓ' సిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని టిఎన్జీఓస్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఎమ్మెల్యే నరేందర్ ను ఘనంగా సన్మానించి ఎమ్మెల్యే నరేందర్ తో టిఎన్జీఓస్ కి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీఎన్జీఓస్ ఉద్యోగులకు తనకు ఒక అపురూపమైన అనుబంధం ముడిపడి



ఉన్నదని ఉద్యమ కాలం నుండి ఉద్యోగులకు తనకు ఎంతో ఆప్యాయత అనురాగాలతో పేగుబంధంలా కలిసిమెలిసి ఉన్నామని ఎమ్మెల్యే అన్నారు నియోజకవర్గంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఉన్నారని వారందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు ఉద్యోగులకు సంబంధించిన సమస్యలపై తనకు సంపూర్ణమైన అవగాహన ఉందన్నారు ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యలు త్వరలో సీఎం కేసీఆర్ పరిష్కరిస్తారని టీఎన్జీఓ లకు అండగా ఉంటానని తన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. టీఎన్జీఓస్ తనకు మొదటి నుండి సహాయ సహకారాలు అందించారని ఇకముందు కూడా అలానే అందిచాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రాంకిషన్ మాట్లాడుతూ...ఎమ్మెల్యే నరేందర్ ఉద్యోగులకు నిత్యం అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్నారని భవిష్యత్తులో ఎమ్మెల్యే నరేందర్ మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని యూనియన్ పక్షాన కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రాంకిషన్, ప్రధాన కార్యదర్శి గాజ వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షులు గద్దెల రాజు, పట్టణ అధ్యక్షులు వెలిశాల రాజు, ఎంజీఎం యూనిట్ అధ్యక్షులు రవికుమార్, కార్యదర్శి రవీందర్, మార్కెట్ శాఖ అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి గంగాధర్, పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లికి ఎమ్మెల్యే నన్నపునేనిని ప్రత్యేక పూజలు

**వరంగల్ కరీమాబాద్, ఆగస్టు 23, మనం న్యూస్** : ఉర్సు కుమ్మరి కులస్తులు శ్రావణమాసంలో పోచమ్మ తల్లికి తొలిబోనం సమర్పించనున్న సందర్భంగా ఉర్సు కరీమబాద్ పోచమ్మ దేవాలయానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బుధవారం వెళ్లి పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలు



సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ తల్లిని కోరుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, గుండేటి నరేందర్, ఏనుమాముల మాజీ చైర్మెన్ తుమికి రమేష్ బాబు, డివిజన్ అధ్యక్షులు పూజారి విజయ్, రాంమూర్తి, నాగరాజు, రామన్న, నందం, లింగమూర్తి, రాజేష్, రాము కుమ్మరి కుల పెద్దలు, ముఖ్య నాయకులు హాజరయ్యారు.

# మంత్రిని, ఎమ్మెల్సీలను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నరేందర్

**వరంగల్, ఆగస్టు 23, మనం న్యూస్** : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో వరుసగా రెండవసారి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి లను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మర్యాదపూర్వకంగా





కలిశారు. ఈ సందర్భంగా వారందరు ఎమ్మెల్యే నరేందర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# పరకాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి అరెస్ట్



**పరకాల, ఆగస్టు 23, మనం న్యూస్** : డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దళిత బంధు బీసీ బందు నిరుద్యోగ భృతి హామీల కోసం భారతీయ జనతా పార్టీ పరకాల నియోజకవర్గం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికే తలపెట్టిన సందర్భం ఉద్రిక్తతకు దారితీసింది పోలీసులు భారతీయ జనతా పార్టీ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం జరిగింది.

# పరకాలలో బిఆర్ఎస్ జెండా ఎగురవేయాడమే లక్ష్యం

**-చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి**



**పరకాల, ఆగస్టు 23, మనం న్యూస్** : పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ జండా ఎగురవేయాడమే లక్ష్యంగా ముందుకు వెలుతామని బారాస నాయకులు, మాజీ ఎంపీటీసీ చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి అన్నారు. బిఆర్ ఎస్ అభ్యర్థిగా సిఎం కేసీఆర్ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి టికెట్ కేటాయించడంతో ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సాయి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సిఎం కేసీఆర్ పాలనలో ప్రతి ముఖంలో అనందం, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని , పరకాల నియోకవర్గస్థాయిలో పసిపాప నుండి పండు ముసలి వరకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత మన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దే అని అన్నారు. రాబోయే ఎన్నికలలో కేసీఆర్ రుణం తీర్చుకోవాలనీ , అభివృద్ధి పద్ధతి చల్ల ధర్మరెడ్డిని బిఆర్ఎస్ పార్టీ ని భారి మెజార్థీతో గెలిపేంచుందుకు గులాబీ శ్రేణులంతా కృషి చేయాలన్నారు.

# మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

**వరంగల్, ఆగస్టు 23, మనం న్యూస్** : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో వరుసగా రెండవసారి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా



ఎంపికైన సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్న ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**-పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ..**

**-పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ రావు దళ్వి**





హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ రోజు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి అబ్జర్వర్ %�д% వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి శ్రీ రవీంద్ర ఉత్తమ్ రావు దళ్వి గారు హాజరైనారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరం ఏఐసిసి అబ్జర్వర్ %�д% వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి శ్రీ రవీంద్ర ఉత్తమ్ రావు దళ్వి గారు మాట్లాడుతూ...బిఆర్ఎస్ పార్టీ బిజేపి పార్టీ తో చేతులు కల్పి లోపాయికరి ఒప్పందంతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి సామాన్య మానవుల నడ్డి విరుస్తున్నారు.కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ గారు కన్యా కుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర తో ప్రధాన మంత్రికి మోడికి వణుకు పుట్టింది. దీనితో రాహుల్ గాంధికి వస్తున్నా ఆదరణ ఒర్వలేక తప్పుడు కేసులు పెట్టి ఇరికించిన చివరకు న్యాయంగెలిచింది, కాంగ్రెస్ పార్టీ గెలిచింది.మోడీ పాలనలో దేశంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, పెట్రోల్, గ్యాస్, డీజిల్ రెట్ల పెంపుతో మధ్యతరగతి కుటుంబాల బతుకు భారమయింది. పేదరికం, నిరుద్యోగ రేటు తీవ్ర స్థాయిలో చేరాయి. మెకిన్ ఇండియా, హర్ ఘర్ జల్, ఆత్మనిర్భర్, భారత్ లాంటి మోడీ మాటలు నీటి మీద రాతలుగా మిగిలిపోయాయి.విభజన చట్టం ప్రకారం తెలంగాణా రాష్ట్రానికి రావాల్సిన విభజన హామీలను అమలు చేయడంలో బిజేపి ప్రభుత్వం విఫలం చెందింది.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామంటూ బిజెపి ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారు. మోడీ పాలనలో దేశంలో తీవ్ర స్థాయిలో చేరిన నిరుద్యోగ రేటు.బిఆర్ఎస్ పాలనలో తెలంగాణాలో అభివృద్ధి అంత ఒక కేసిఆర్ కుటుంబానికే పరిమితమైంది. నీళ్ళు, నిధులు, నియమాకాలంటూ అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించింది. మిగూ బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారు. మ్యానిఫెస్టోలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి ఆర్భాటాలు, అబద్దాలు మాయమాటలతో పరిపాలన కొనసాగితున్నారు.తోమ్మిదేంట్ల పాలనలో ముఖ్యమంత్రి హెూదాలో కే.సి.ఆర్ వరంగల్ కు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు కాలేదు వరంగల్ నగరాన్ని వాషింగ్టన్ చేస్తామంటూ కేసిఆర్ ఇచ్చిన హామీ ఏమయిది? నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం కలగానే మిగిలింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుంది. పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ..కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు తమ శక్తి మేరకు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ఎన్నికలు సమిపిస్తున్నాయి కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూడాలి.60 ఏళ్ల తెలంగాణా ప్రజల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని, ఉద్యమ పార్టీగా ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి అధికారం కట్టబెడితే ఈ తొమ్మిదిన్నర సంవత్సర కాలంలో తెలంగాణా ప్రజలను, రైతులను మహిళలను నిరుద్యోగులను విద్యార్థులను మోసం చేసిందని అన్నారు. ఇక్కడ బాగుపడ్డది కే.సి.ఆర్ కుటుంబం, తెలంగాణా రాష్ట్రాన్ని బంగారు తెలంగాణా చేస్తానంటూ అప్పుల తెలంగాణాగా మార్చింది ఈ రాష్ట్ర ప్రభుత్వం. బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ, రైతుకు వెన్నెముకగా నిలిచింది కాంగ్రెస్ పార్టీ మనం ఏదైనా సాధించుకోవాలన్న, దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్న ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.తెలంగాణా ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, అలాంటి కాంగ్రెస్ పార్టీకి మనం పూర్వ వైభవం తీవాలంటే ఈ సారి మనం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని అన్నారు.ఎన్నికలకు ఇంకా నాలుగు ఐదు మాసాల సమయం ఉన్నందున కార్యకర్తలందరూ ఇప్పడి నుండే ఎన్నికలకు సమాయత్తం కావాల్సిన అవసరం ఉంది.ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశిస్తున్నారు.వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరచాలి.. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుంది పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ మంత్రివర్యులు సంభాని చంద్ర శేఖర్, టిపిసిసి ప్రచార కమిటీ కన్వీనర్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, టిపిసిసి ఉపాధ్యక్షులు వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి బి . శోభా రాణి, టిపిసిసి ఉపాధ్యక్షుడు వేం నరేందర్ రెడ్డి, మాజీ మేయర్ %�д% వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎం.పి. సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎం.పి.గా పోటిచేసిన అభ్యర్ధి దొమ్మాటి సాంబయ్య, భూపాలపల్లి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గండ్ర సత్యనారాయణ, పరకాల నియోజకవర్గ కో-ఆర్డి నేటర్ ఇనగాల వెంకట్రాం రెడ్డి. వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, పాలకుర్తి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ హనుమండ్ల ఝాన్సి,భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆయిత ప్రకాష్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ రియాజ్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, యూత్ కాంగ్రెస్ నేషనల్ కో %--%ఆర్డి నేటర్ జి. సాగరిక, అల్ ఇండియా ఎస్.సి. డిపార్ట్మెంట్ నేషనల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, జిల్లా %×చీఖజ% చైర్మన్ కూర వెంకట్, జిల్లా %ూ×ఖఔజ% అధ్యక్షురాలు గుంటి స్వప్న, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. రమాకాంత్ రెడ్డి, కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, జిల్లా %చీఖ×% అధ్యక్షుడు పల్లకొండ సతీష్, మండల కాంగ్రెస్/బ్లాక్ కాంగ్రెస్/డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ మరియు %చీఖ×% కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---

### ఎన్ని జన్మలు ఎత్తిన

## మీ ఋణం తీర్చుకోలేను

**మొదటిపేజీ తరువాయి....** కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కెసిఆర్ ను విమర్శించే బీజేపీ, కాంగ్రెస్ వాళ్ళు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కెసిఆర్ అమలు చేసే పథకాలు అమలు చేస్తున్నారా అని నిలదీయండి అన్నారు.

అభివృద్ధి అంటే ఏందో నేను చూపిస్తాను అందులో మీ భాగస్వమ్యాన్ని, పళ్ళ రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ రాజయ్య ల సహకారం తీసుకుంటాను అన్నారు. వల్ల రాజేశ్వర్ రెడ్డి చెప్పినట్లు పల్లా రాజేశ్వర్ రెడ్డి నియోజకవర్గం లో గులాబీ జెండా ఎగురుతుంది

50 వేల తో కాదు లక్ష మెజారిటీ తెచ్చి సీఎంకు కానుకకు ఇద్దామన్నారు. పళ్ళ రాజేశ్వర్ రెడ్డి, రాజయ్య సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి, గౌరవాన్ని పెంపోందిస్త అవినీతి కి తావులేని ఆదర్శవంతమైన నియోజకవర్గం గా తీర్చిదిద్దుతా అన్నారు. సమావేశంలో జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, అన్నం బ్రహ్మారెడ్డి, బూర్ల శంకర్, బెల్దే వెంకన్న, సింగ పురం జగన్, నీలగట్టయ్య, రజాక్ యాదవ్, అశోక్ బాబు, మామిడాల లింగారెడ్డి ఏడు మండలాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు లింగాల గణపురం మండలం నెల్లుట్ల నుండి నియోజకవర్గ కేంద్రానికి దాదాపు 25 వేల వాహనాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.

### రాజయ్య ఇంటికి వెళ్లిన ఎమ్మెల్సీలు

భారీ ర్యాలీ, ప్రత్యేక సమావేశాన్ని నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సందర్భంగా ఇద్దరు ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరిలు ఎమ్మెల్యే రాజయ్య ఇంటికి వెళ్లి తీసుకొచ్చేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేదు అని సమావేశంలో ఇద్దరు ప్రకటించారు.

---

### మోసగాడి ఉచ్చు నుండి మహిళను

## కాపాడిన హసన్‌పర్తి పోలీసులు

**వరంగల్, ఆగస్టు 23, మనం న్యూస్ :** షేర్ చాట్, స్నాప్ చాట్ అండ్రాయిండ్ యాప్ల ద్వారా యువతలను మోసం చేస్తూ డబ్బు, బంగారులను దండుకున్న యువకుడిని హసన్‌పర్తి పోలీసులు అరెస్టు చేయడంతో పాటు, సకాలంలో స్పందించి ఈ మాయగాడి వద్ద నుండి హసన్‌పర్తి చెందిన యువతిని సైతం రక్షించారు. ఈ సంఘటనలో పోలీసులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, సత్యసాయి జిల్లా, కొత్త చెరువు మండలం, కలమర్ల గ్రామానికి చెందిన ఇమ్రాన్, వయస్సు (32),ను అరెస్టు చేసారు.ఈ అరెస్టు సంబంధించి కాజీపేట ఏసిపి డేవిడ్ రాజు కథనం ప్రకారం పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు ఇమ్రాన్ సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో షేర్ చాట్, స్నాప్ చాట్ యాప్ల ద్వారా గుర్తు తెలియని మహిళలు, యువతులతో ఛాటింగ్ ముసుగులో వారికి పరిచయం మహిళల నుండి డబ్బు, బంగారు నగలను దోచుకొనేందుకు ప్రణాళిక వేసుకున్నాడు. ఇందులో భాగంగా హసన్‌పర్తి మండలానికి చెందిన మహిళతో గత రెండు నెలల క్రితం షేర్ చాట్ అండ్రాయిడ్ యాప్ ద్వారా నిందితుడు పరిచయం పెంచుకున్నాడు. ఈ పరిచయంతో ఇరువురు షేర్ చాట్ యాప్ ద్వారా వీడియో కాల్స్ చేసుకోవడం కూడా ప్రారంభించారు. నిందితుడు తాను అనుకున్న ప్రకారం తాను ధనవంతుడిని కావడంతో పాటు, సత్యసాయి జిల్లా స్వంత ఇల్లు వుందని, తన వద్దకు వస్తే ఇద్దరం కలిసి వుందామని సదరు బాధిత మహిళను నిందితుడు నమ్మించడం జరిగింది. నిందితుడు సూచనల మేరకు బాధిత మహిళ తన ఇంటిలోని బంగారు ఆభరణాలను తీసుకోని ఈ నెల 8 వ తేదిన ఇంటి నుండి వెళ్ళి సత్యసాయి జిల్లాలోని నిందితుడిని కలుసుకుంది. నిందితుడు ముందుగా కలిసి జీవించేందుకుగాను ముందుగా డబ్బు అవసరమని, తిరిగి ఇస్తానని బాధిత మహిళను నమ్మించి ఆమె వద్ద వున్న బంగారంలో కొద్ది కొంత బంగారు ముత్తూట్ లో తాకట్టుపెట్టి ఒక లక్ష యాభైవేల రూపాయలను నిందితుడ ఖాతాలోకి మళ్ళించుకున్నాడు. డబ్బురావడంతో నిందితుడు బాధిత మహిళతో కలిసి అనంతరపురం లో మూడు రోజులు వుండి అనంతరం వైజాగ్, గాజువాక, విజయవాడ, బెంగుళూరు, హంపి ప్రాంతాల్లో అతిథిగృహాలతో పాటు, తెలిసిన స్నేహితుల ఇండ్లలో బస చేసారు. ఇంటి నుండి మహిళ అదృశ్యం కావడంతో సదరు మహిళ కుటుంబ సభ్యులు ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసుకున్న హసన్‌పర్తి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం పోలీసుల వద్ద వున్న టెక్నాలజీని వినియోగించుకొని నిందితుడితో పాటు, బాధిత మహిళ కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. బుధవారం నిందిడుతు బాధిత మహిళతో రైలులో హైదరాబాద్ నుండి కాజీపేట మీదుగా విజయవాడకు వెళ్ళుతున్నట్లుగా గుర్తించిన హసన్‌పర్తి పోలీసులు నిందితుడు ప్రయాణిస్తున్న రైలులో తనీఖీ నిర్వహించి నిందితుడు, బాధిత మహిళను పోలీసులు గుర్తించి వారిని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు నేరాన్ని అంగీకరించడంతో పాటు, గతంలోను ఇలాంటి నేరానికి పాల్పడినట్లుగా అంగీకరించాడు.బాధిత మహిళను క్షేమంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగించడంలో కీలకంగా నిలిచిన కాజీపేట ఏసిపి దేవిడరాజు, హసన్‌పర్తి ఇన్స్పెక్టర్ గోపి, ఎస్ఐ రాజు, ఏఏఓ సల్మాన్ పాషా, క్రైమ్ కానిస్టేబుల్ క్రాంతికుమార్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ అభినందించ డంతో పాటు గుర్తు తెలియని వ్యక్తులతో సామాజిక మాద్యమాల ద్వారా పరిచయాలు పెంచుకోవద్దని అది ప్రమాదకమని యువతకు పోలీస్ కమిషనర్ సూచించారు.